*International Journal of Linguistics and Computational Applications (IJLCA)* ISSN 2394-6385 (Print)
*Volume 2, Issue 2, April - June 2015* ISSN 2394-6393 (Online)

# అన్నమయ్య - క్షేత్రయ్య తులనాత్మక పరిశీలన

P. Kaliappa

*Ph.D. Research Scholar,Department of Telugu*
*University of Madras, Chennai*
*pandurangamkaliyappa@gmail.com*

తెలుగు సాహితీ సరస్వతికి అలంకరించిన అపూర్వమైన మణిహారాలలో పదకవిత్వం ఒకటి. ఈ పదకవిత్వం మన భాషలో ప్రత్యేక శాఖగా, గేయ వాఙ్మయంగా ప్రసిద్ధి పొంది సంగీత, సాహిత్యాలను మేళవించుకుని పరస్పర అచ్ఛాదనలు లేకుండా అర్ధనారీశ్వరమూర్తి వలే ప్రత్యేక వ్యక్తిత్వంతోను, సౌందర్యంతోను బాసిల్లి తెలుగు ప్రజల హృదయాలలో స్థిరనివాసమేర్పరచుకుని మన భాషా, సాహిత్య సంస్కృతులకు విశిష్టతను కలిగించింది. ఈ పదకవిత్వం ఎందరో వాగ్గేయకారులు తమ తమ బాణీలలో పునీతం చేసి ఈ ప్రక్రియకు పరిపూర్ణతను చేకూర్చారు. అటువంటి మహనీయులలో తాళ్ళపాక అన్నమయ్య, వారి వంశీయులు, క్షేత్రయ్య, త్యాగయ్య, రామదాసు, సారంగపాణి మొదలైన వారిని చెప్పవచ్చు. సాహితీ లోకంలో ఈ వాగ్గేయకారుల కవిత్వాలను అన్నమయ్య సంకీర్తనలని, త్యాగయ్య కీర్తనలని, క్షేత్రయ్య పదాలనే పేర్లతో తెలుగు ప్రజలనోట వినిపిస్తూనే ఉంటాయి. అన్నమయ్య, క్షేత్రయ్య పదకవిత్వాలను తులనాత్మకంగా పరిశీలిస్తే పదకవిత యొక్క పరిణామంతో పాటు ఎన్నో విషయాలు తెలుస్తాయి.

పదకవిత్వం అంటే మొట్టమొదట ప్రస్తావించవలసిన వారు తాళ్ళపాక అన్నమయ్య. వీరు శ్రీవేంకటేశ్వర స్వామికి వీరభక్తుడు. తెలుగు వాడుక భాషలో, తెలుగునుడికారంలో, జానపద బాణీలలో వేలకొలది సంకీర్తనలు వ్రాసి ఆ స్వామికి అంకితమిచ్చి పదకవితా పితామహుడుగా, సంకీర్తనాచార్యుడుగా, హరికీర్తనాచార్యుడుగా కీర్తిని అందుకున్నారు. ఆ సంకీర్తనలే ఆధ్యాత్మిక, శృంగార సంకీర్తనలుగా ప్రసిద్ధికెక్కాయి. వీరేకాక వీరి వంశీలయులు ఈ పదకవిత్వ శాఖ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారు.

అన్నమయ్య పదాలను ఆకలింపు చేసుకుని తెలుగు పదకవిత్వ చరిత్రలో నూతన అధ్యాయాన్ని సృష్టించి పదకవితా చక్రవర్తిగా కీర్తికెక్కిన వాగ్గేయకారులు క్షేత్రయ్య అన్నమాచార్యుల వారి సంకీర్తనలలో శృంగార సంకీర్తనలు, క్షేత్రయ్యను అమితంగా ఆకట్టుకున్నాయి. ఆ పదాల బాణిని, వాణిని ఎదకు పట్టించి తన ఇష్టదైవం అయిన మువ్వగోపాలునిపై ఎనలేని భక్తితో స్వంతగొంతుకతో స్వరమయంగా అభినయించి పదాలు రచించి పదకవిత్వానికి ఎనలేని గౌరవాన్ని తీసుకొచ్చిన వారు క్షేత్రయ్య.

## 1. అన్నమయ్య - క్షేత్రయ్య జీవిత విశేషాలు

అన్నమయ్య తల్లిదండ్రులు లక్కమాంబ, నారాయణసూరి. వీరిది కడప జిల్లాలోని రాజంపేట తాలూకాలోని తాళ్ళపాక గ్రామానికి గల పేరే ఇంటి పేరుగా కలిగినవారు. వీరి జీవితం ఎక్కువగా తిరుమలతోనే ముడిపడివుంది. వీరి కాలాన్ని గురించి ఎందరో సాహితీ పరిశోధకులు పరిశీలించి అన్నమయ్య క్రీ.శ. 1408 నుండి క్రీ.శ. 1503 వరకు జీవించారని కాల నిర్ణయం చేశారు. స్థూలంగా చూస్తే అన్నమయ్య 15వ శతాబ్దం ప్రథమ పాదంలోని వానిగా భావించవచ్చు.క్షేత్రయ్య జన్మస్థలాన్ని, కాలాన్ని గురించి పరిశోధకులలో అనేక భేదాభిప్రాయాలు ఉన్నాయి. వీరిది ఉత్తర ఆర్కాడు జిల్లాలోని 'మూడవ పురమని', చిత్తూరు జిల్లా చంద్రగిరి తాలూకాలోని 'మువ్వపురి' అని కొందరు అభిప్రాయపడినా క్షేత్రయ్య పదాలకు పీఠిక వ్రాసిన శ్రీ విస్సాఅప్పారావుగారు క్షేత్రయ్యది కృష్ణాజిల్లాలోని మువ్వ జన్మస్థలమని ఆధారాలు చూపించారు. వీరి కాలంలో కూడా 1595 - 1660 అని కొందరంటే, 1590-1675 అని మరికొందరు అభిప్రాయపడ్డారు. అయితే వీరి కాలాన్ని తెలిపే సాహిత్యాధారాలు లేవనే చెప్పాలి. పండితుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తే క్షేత్రయ్య 17వ శతాబ్దం ఉత్తరార్థంలోని వారుగా భావించవచ్చును. దీనిని బట్టి అన్నమయ్య క్షేత్రయ్య కాలాన్ని గమనిస్తే వీరిరువురకు దాదాపు 2 శతాబ్దాల కాలవ్యవధి ఉన్నట్లుగా తెలుస్తుంది. అంటే ఈ రెండు శతాబ్దాల పూర్వమే ఆంధ్రదేశంలో పదకవిత్వం ప్రారంభమైనట్లుగా భావించవచ్చును.క్షేత్రయ్య జన్మస్థలాన్ని, కాలాన్ని గురించి పరిశోధకులలో అనేక భేదాభిప్రాయాలు ఉన్నాయి. వీరిది ఉత్తర ఆర్కాడు జిల్లాలోని 'మూడవ పురవని', చిత్తూరు జిల్లా చంద్రగిరి తాలూకాలోని 'మువ్వపురి' అని కొందరు అభిప్రాయపడినా క్షేత్రయ్య పదాలకు పీఠిక వ్రాసిన శ్రీ విస్సాఅప్పారావుగారు క్షేత్రయ్యది కృష్ణాజిల్లాలోని మువ్వ జన్మస్థలమని ఆధారాలు చూపించారు. వీరి కాలంలో కూడా 1595 - 1660 అని కొందరంటే, 1590-1675 అని మరికొందరు అభిప్రాయపడ్డారు. అయితే వీరి కాలాన్ని తెలిపే సాహిత్యాధారాలు లేవనే చెప్పాలి. పండితుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తే క్షేత్రయ్య 17వ శతాబ్దం ఉత్తరార్థంలోని వారుగా భావించవచ్చును. దీనిని బట్టి అన్నమయ్య క్షేత్రయ్య కాలాన్ని గమనిస్తే వీరిరువురకు దాదాపు 2 శతాబ్దాల కాలవ్యవధి ఉన్నట్లుగా తెలుస్తుంది. అంటే ఈ రెండు శతాబ్దాల పూర్వమే ఆంధ్రదేశంలో పదకవిత్వం ప్రారంభమైనట్లుగా భావించవచ్చును.

చారిత్రక పురుషులకు కాలక్రమంలో దైవాంశం ఆపాదించడం కనిపిస్తుంది. అది అలౌకికమైనది. తరాలు మారేకొద్ది వీరి కథలు బహు ముఖాలుగా విస్తరించాయి అనిపిస్తుంది. ఇలా అనేక విధాలుగా ప్రచారంలో ఉంటాయి. ఉదా॥ అన్నమయ్య మనువడు వ్రాసిన అన్నమయ్య చరిత్రలో ఈ వివరణ ఇవ్వడం ప్రత్యేకత.

నందకాంశంతో జన్మించిన అన్నమయ్య ఆ తర్వాత కాలంలో నారద అవతారమని, గాంధర్వావతారమని పరిగణింపబడుతుంది. చివరకు అన్నమయ్య వంశస్థులే 'హరియవతారమతడన్నమయ్య' అని కీర్తించారు. నేటి తరాలవారు నమ్మని విషయాలు ఇందులో ఎన్నో కనిపిస్తాయి. తిరుమలలోని మోకాలి మెట్ల దగ్గర అలివేలుమంగమ్మ అన్నమయ్యకు ప్రత్యక్షం కావడం, అన్నమయ్య సంకీర్తనం చేయగానే తలుపులు తెరచుకోవడం మొదలైనవి. ఏది ఏమైనా అన్నమయ్య జీవితం శ్రీనివాస భక్తి ప్రచారం, అన్నమయ్య తపస్సు శ్రీనివాస భక్తి స్థాపన, తల్లి లక్కమాంబ నుండి సంక్రమించిన భక్తి, తండ్రి నారాయణసూరి శిక్షణతో అలవర్చుకున్న విద్యాబుద్ధులు, అన్నమయ్య అంతరంగ, బహిరంగాలలో శ్రీవేంకటేశ్వరుని మంత్రాలుగా బాసిల్లి అతని సంకీర్తనా రచనలకు పునాదులు అయ్యాయి. చిన్నతనం నుండి కూడా వెంకన్న ప్రసాదం తేనిదే అన్నం తినేవాడుకాదట, జోలపాట పాడందే నిద్రపోయేవాడు కాదట. మొత్తం మీద అన్నమయ్య దృష్టి ఈ పదకవిత్వం వైపు మరలడానికి కారణం వారి కుటుంబ నేపథ్యపాత్ర బలంగా ఉందని తెలుస్తుంది.

క్షేత్రయ్య జీవిత విశేషాలకు సంబంధించిన సరైన ఆధారాలు అంతగా లభించడంలేదు. క్షేత్రయ్య పదాలనుబట్టి, జనవ్యవహారంలో అనేక ఊహ, ఆపోహలు ప్రచారంలో ఉన్నాయి. అయితే క్షేత్రయ్య పదరచన చేయడానికి గల కారణాలు ఇలా అంటారు. క్షేత్రయ్య అసలు పేరు వరదయ్య అని చదువు లేని పామరుడిగా, గొడ్లకాపరిగా జీవితాన్ని అనుభవించాడని, ఎవరో యోగిపుంగవుడి దయవల్ల మంత్రోపదేశం పొంది మువ్వగోపాలుని అనుగ్రహానికి పాత్రుడయ్యాడని ఒక కథ ప్రచారంలో ఉంది. మొదట గొడ్లకాపరిగా జీవితాన్ని అనుభవించిన తర్వాత సంస్కృత ఆంధ్రభాషలను సంగీత, అలంకారాది శాస్త్రాలలోను అపారమైన పాండిత్యం సంపాధించినట్లు ప్రచారంలో ఉంది.

క్షేత్రయ్య యవ్వన వయస్సులో సహపాటిగా ఉన్న మోహనాంగి అనే పేరుగల వేశ్యతో బాగా చనువు ఏర్పడింది. ఆమె జాతిరీత్య వేశ్య అయినా పాపపుణ్యాలకు పవిత్రతనిచ్చే వ్యక్తి. ఆమెపై వరదయ్యకు వల్లమాలిన మోహం. ఆ మోహం రోజు రోజుకు ఎక్కువ అవుతుండగా, అతనిలో ఉన్న గొప్పతనాన్ని వెలికి తీసి అతని కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలని, అతనిలో జాతిగర్వించదగిన మహావ్యక్తిని చూడాలని భావించి ఆమెపై గల నిబిడీకృతమై ఉన్న ప్రేమను మువ్వగోపాలునిపై మళ్లించాలని, అతనితో తన ఇష్టదైవమైన మువ్వగోపాలునిపై 4 పదాలు రచించి పాడగలిగితే తన ప్రేమను అంగీకరిస్తానంటుంది. ఆమెపై గల ప్రేమ నిరూపించడానికి ఎంతో కష్టపడి పదాలు రచించి ఆపైన వాస్తవాన్ని గ్రహించి ఆ మువ్వగోపాలుని సేవలో జీవితం గడపాలని నిర్ణయించుకుంటాడు. ఈ క్రమంలో ఎన్నో తీర్థ క్షేత్రాలను దర్శించినందువలన వరదయ్యకు క్షేత్రయ్య, క్షేత్రజ్ఞుడు అనే పేర్లతో ప్రజల చేత కీర్తించబడ్డాడు.

క్షేత్రయ్య పదరచన చేసే కాలానికి మువ్వగ్రామం సమీపంలో ఉన్న 'కూచిపూడి' నృత్యకళలతో విరాజిల్లుతుంది. కనుకనే క్షేత్రయ్య ఆ సంస్కృతికి వారసుడు కాగలిగాడు. సంగీత, సాహిత్య అభినయ కళలలో నిష్ణాతుడైనాడు. అంతేకాక అతని జీవితం వివిధ భావ సంఘర్షణలలో నిండినది. అవే క్షేత్రయ్య పదాలకు మూలకారణమై ఉండవచ్చు. ఏదిఏమైనా క్షేత్రయ్య దృష్టి మువ్వగోపాలునిపై పడి తన జీవితాన్ని అంకితం చేశాడు.

## 2. అన్నమయ్య - క్షేత్రయ్య పదకవిత్వం

పదరచన అన్నమయ్యతోను తద్వంశీలైన తాళ్ళపాక కవులతోను స్వతంత్రమైన గేయశాఖగా స్థిరపడింది. అది క్షేత్రయ్య కాలానికి పదమనే మాటగా స్థిరపడి మధురభక్తి, శృంగారం కలగలిసిన ఒక జాతి గేయరచనగా ప్రసిద్ధికెక్కినట్లు కనిపిస్తుంది. అన్నమయ్య పదాలు శృంగార, ఆధ్యాత్మికపరంగా ఉన్నట్లు తెలుస్తుంది. అన్నమయ్యతోను, తద్వంశీయులతోను ప్రారంభించిన ఈ పదరచన క్షేత్రయ్య కాలం నాటికి బాగా పరిణితి చెంది మరింత విస్తృతి చెందినట్లు భావించవచ్చు. తాళ్ళపాక కవులు తమ ఇష్టదైవమైన వేంకటేశ్వరునిపై రాసిన మధుర భక్తి స్ఫోరకాలైన రచనలు చేశారు. వీరి శృంగార సంకీర్తనలలో అష్టవిద నాయికలలో స్వాధీనపతిక, వాసకసజ్జక, విరహోత్కంఠత, ఖండిత మొదలైన నాయకుల మనోభావాల్ని సూక్ష్మములైన భంగిమల

తోను, వైవిధ్యాలతోను అనేక విధాలుగా వర్ణించారు. ఇంకా కొన్ని చోట్ల వేంకటేశ్వరునికి, శ్రీకృష్ణునికి అభేదాన్ని పాటించి శ్రీకృష్ణుని బాల్యక్రీడలు, శృంగారచేష్టలు, అదేవిధంగా వేంకటేశ్వరుని మేలుకొలుపులు, పవళింపుసేవలు ఇంకా అనేక విధములైన భోగాలు వీరి సంకీర్తనలలో కనిపిస్తాయి.పదరచన అన్నమయ్యతోను తద్వంశీలైన తాళ్ళపాక కవులతోను స్వతంత్రమైన గేయశాఖగా స్థిరపడింది. అది క్షేత్రయ్య కాలానికి పదమనే మాటగా స్థిరపడి మధురభక్తి, శృంగారం కలగలిసిన ఒక జాతి గేయరచనగా ప్రసిద్ధికెక్కినట్లు కనిపిస్తుంది. అన్నమయ్య పదాలు శృంగార, ఆధ్యాత్మికపరంగా ఉన్నట్లు తెలుస్తుంది. అన్నమయ్యతోను, తద్వంశీయులతోను ప్రారంభించిన ఈ పదరచన క్షేత్రయ్య కాలం నాటికి బాగా పరిణితి చెంది మరింత విస్తృతి చెందినట్లు భావించవచ్చు. తాళ్ళపాక కవులు తమ ఇష్టదైవమైన వేంకటేశ్వరునిపై రాసిన మధుర భక్తి స్ఫోరకాలైన రచనలు చేశారు. వీరి శృంగార సంకీర్తనలలో అష్టవిద నాయికలలో స్వాదీనపతిక, వాసకజ్జక, విరహోత్కంఠత, ఖండిత మొదలైన నాయకుల మనోభావాల్ని సూక్ష్మములైన భంగిమలతోను, వైవిధ్యాలతోను అనేక విధాలుగా వర్ణించారు. ఇంకా కొన్ని చోట్ల వేంకటేశ్వరునికి, శ్రీకృష్ణునికి అభేదాన్ని పాటించి శ్రీకృష్ణుని బాల్యక్రీడలు, శృంగారచేష్టలు, అదేవిధంగా వేంకటేశ్వరుని మేలుకొలుపులు, పవళింపుసేవలు ఇంకా అనేక విధములైన భోగాలు వీరి సంకీర్తనలలో కనిపిస్తాయి.

అన్నమయ్యను క్షేత్రయ్యను సరిపోల్చి చూస్తే వీరికి పరస్పరము పోలికలే గాక కొన్ని ప్రత్యేక గుణాలు కూడా ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తాయి. అన్నమయ్య వలే క్షేత్రయ్య కూడా తన ఇష్టదైవమైన మువ్వగోపాలునిపై పదాలు వ్రాశాడు. తాళ్ళపాక కవులలో కనిపించే విస్తృతి, వైవిధ్యం కలిగిన పదకవిత క్షేత్రయ్య కాలానికి అంతటితో ఆగక నాయిక మనోభావ వైవిధ్య ప్రదర్శనలలో అవధులకు లేకుండా పోయాయి. దీనిని బట్టి అన్నమయ్య రచనలోనే క్షేత్రయ్య రచనకు పునాదులు ఏర్పడినట్లు చెప్పవచ్చు.

ఇష్టదైవాలను కొలిచే భక్తిమార్గాలు అనేకం, భగవంతుని ప్రేయసి రూపంలోగాని, ప్రియుని రూపంలోగాని అర్పించే భక్తిమార్గమే మధురభక్తి. ఇక్కడ లౌకిక శృంగారం కవితకు మధుర భక్తి కవితకు భేదం ఉందని గ్రహించాలి. ఉదాత్తభావ పూరితమైన దివ్యత్వాన్ని ధ్వనింపజేస్తూ మానవాత్మను భక్తి శిఖరంపై ప్రతిష్టింపజేయగల్గినది మధురభక్తికవిత, దానికి భిన్నమైనది శృంగార కవితని చెప్పవచ్చును. ఆయా పరిసరవర్ణనలు బట్టి విభావానువాది భేదాలను బట్టి కూడా ఇది మధురభక్తి లేక లౌకిక శృంగారమని నిర్ధారించవచ్చు. ఈ పద్ధతులను అవలంభించిన ఎవారు అన్నమయ్య - క్షేత్రయ్య. అన్నమయ్య వస్తువైవిధ్యదృష్టితో గమనిస్తే తన రచనలలో అక్కడక్కడ పరకీయలు, భోగకాంతులు, చెంచితలు, బోయస్త్రీలు మొదలైన నాయికలు కనిపిస్తారు. అన్నమయ్య వీరిని వేంకటేశ్వరునికి నాయికలుగా వర్ణించడం కొంత విమర్శలకు దారితీసింది. కాని కొంచెం నిశితంగా పరిశీలిస్తే నాయిక స్వభావం ఎటువంటిది అయిన ఆమె పరమేశ్వర ఆత్మార్పణకు అర్హురాలనే దృష్టితోనే అన్నమయ్య చిత్రించినట్లు తెలుస్తుంది.

ఇది క్షేత్రయ్య దగ్గరకు వచ్చేసరికి ఈ పద్ధతి ఇంకొంచెం విస్తృతంగా సాగించి అష్టవిధనాయకల వివిధ మనోభావాలే గాక భోగకాంతలు పరకీయులు మొదలైన నాయికల మనోభావాభివర్ణనలతో, ఉత్తమ ప్రకృతులుగాని నాయికల స్వభవాది వర్ణనలలో కూడా చేర్చాడు. నిశితంగా పరిశీలిస్తే క్షేత్రయ్య కంటే అన్నమయ్యలో మధురభక్తి పాలు కొంత ఎక్కువనే చెప్పాలి. అన్నమయ్య రచనలే తరువాతి వాగ్గేయకారులకు మార్గదర్శకంగా నిలిచాయి అనడంలో సందేహం లేదు. వీరు ఆధ్యాత్మిక, శృంగార రచనలు రెండింటిని వ్రాయగా, క్షేత్రయ్య కేవలం శృంగార పదాలను మాత్రమే రచించారు. క్షేత్రయ్య సంగీతాన్ని శృంగార పదాలను మాత్రమే రచించారు. క్షేత్రయ్య సంగీతాన్ని శృంగార రసపోషణకు అనువుగా మరల్చుకున్నాడు. అన్నమయ్యతో ప్రారంభమయిన శృంగార రచన క్షేత్రయ్యలో పరిపూర్ణత్వం సాధించింది. వీరి పదరచనా శిల్పంలోను వర్ణనలోను సాదృశ్య, సారుప్యాలు కనిపిస్తాయి. ఉదాహరణకు నాయిక వర్ణనాశైలిలో గల సాదృశ్యాలను పరిశీలిద్దాం.

అన్నమయ్య

పదివేల మొక్కులు నీ పాలకు మొక్కేనిదే
ఇదె నిన్ను వేడుకొనే రావయ్య
సొత్తుల మాటలు నిన్ను బొదిగి యేమాడితినో
చిత్తగించి నాపై దయ సేయవయ్య
కొత్తలుగా నేను ఎంత గునిసి జంకించితినో
ఇత్తల నోరుచుకొని ఇంటికి రావయ్య

అని అన్నమయ్య అంటే

క్షేత్రయ్య

అనుకో పనేమున్నది అక్కరలేనందుకు
ఎనసి గూడిన నన్నెడబాసినందుకు
మోము మోమున జేర్చి మోవీయనైతినో
ఆముకొని ముచ్చటలాడ నైతినో

అని క్షేత్రయ్య అంటారు.

ఇలా శృంగార రసాన్ని నాయక - నాయికి భావం ఆధారంగానే కాక రాగ స్వరూప ప్రదర్శనకు అనువుగా సాహిత్య భావాలలోని సూక్ష్మ భేదాలను గుర్తించి ఆయా భేదాలకు సముచితవైన రాగాలను ఎన్నుకోవడమే కాక ఆ రాగ స్వరూపాన్ని కళ్లకు కట్టినట్లుగా స్వరప్రయోగం చేశారు. ఇలా ఇద్దరు భక్తితో కూడిన శృంగార రసాన్ని పోషించారు. శ్రీకృష్ణుని యందు రాధా గోపికలు భక్తి సల్పిన రీతిగా, వేంకటేశ్వరుని యందు అలివేలుమంగ, భక్తి సల్పినట్లు అన్నమయ్య శృంగార భరితంగా భక్తిని వర్ణించారు. ఆ తర్వాత వచ్చిన క్షేత్రయ్య సంగీతాభినయాలలో ప్రజ్ఞాపాటవాలు కలిగిన వారు కావటంచేత ఆడవారితో ఆడించి, పాడించి, శృంగారం రసరాజంగా మనోరంజకంగా ప్రదర్శింపజేశాడు. ఇలా అన్నమయ్య - క్షేత్రయ్య తమ పదాలలో కామశాస్త్ర సూత్రాలతో సమన్వయపరిచారు. అన్నమయ్య కాలంలో వాత్సాయన కామసూత్రాలు, క్షేత్రయ్య కాలంలో కొక్కోక్క శాస్త్రాలు ప్రచారంలో ఉన్నాయి.

"కులుకుచు నిద్దరును కొక్కోకము చూచుకోగా" అని క్షేత్రయ్య కొక్కోకాన్ని పేర్కొన్నాడు. స్త్రీ పురుష జాతులను తెలిపే కామశాస్త్రం ఆధారంగా క్షేత్రయ్య ఆ జాతి భేదాలను ఇలా పేరొక్నాడు.

విభుడు పాంచాలదేశాధిపతి
వెలది పద్మిని వంశజాతి
నాలుగు జాతుల వేళలు తెలిసి
నాతి విభుడు కలసిమెలసి

అని జాతి భేదాలను ఒక పదంలో ఉదాహరించారు. అదే విధంగా అన్నమయ్య నాలుగు జాతుల స్త్రీలను మరికొంత వివరంగా ఈ సంకీర్తనలో ఇలా అంటాడు.

అని జాతి భేదాలను ఒక పదంలో ఉదాహరించారు. అదే విధంగా అన్నమయ్య నాలుగు జాతుల స్త్రీలను మరికొంత వివరంగా ఈ సంకీర్తనలో ఇలా అంటాడు.

అప్పని ముందట హస్తిణిజాతి
చెంపల చెమటల చిత్తిణిజాతి
చాపేటి మొలుగును శంకిణిజాతి
భారపుటువుల పద్మినిజాతి

అని వర్ణించారు. ఇలా అన్నమయ్య క్షేత్రయ్యలు తమ పదాలలో నాయక వర్ణనలను శృంగారంలో తీర్చిదిద్దారు. ఉదాహరణకు ఒక అన్నమయ్య శృంగార పదం....

ఏమొకో చిగురుటధరమున యెడనెడ గస్తురి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదుగదా
కలికి చకోరాక్షికి గడకన్నులు కెంపైతోచిన
చెలువంబిప్పుడిదేమో చింతింపరె చెలులు
నలుపున బ్రాణేశ్వరుపై నాటిన యా కొనచూపులు
నిలువున బెరుకగ నంటిప నెత్తురు కాదుగదా

అప్పుడే కేళిమందిరం నుండి వెలుపలకు వచ్చిన నాయిక చిగుటదరము మీద ఉన్న కస్తూరికి గల కారణాలు వెదికితే మిగిలిన విషయాలు ఎన్నో భోదపడతాయి. అంటే ఆ నాయిక కనుగొనల అరుణిమ, పైయెదచెరగున దాటిన చనుగవ మెరుగులు, చెక్కెళ్ళ నుండి జారిన ముత్యాలు జాలరుల పోలిన చెమట బిందువులు కనిపించాయట. ఆ అదరము మీదనున్న కస్తూరితో తన విభునకు రాసిన పత్రిక రాసినదట. ఆ కలికి కనుగొనలు ఎర్రబారినవట, సతిపతివీంద నాటిన కొనచూపులు నిలువన పెరికిన నెత్తురులట ఇక్కడ కలికి అంటే మనోజ్ఞమైన స్త్రీ, చకోరాక్షి అంటే చకోరం వంటి కన్నులు కలది (చకోరం అంటే గబ్బిలం). దీని కళ్ళు ఎర్రగా వుంటాయి. రాత్రిలో నాయికా నాయకుల కలయిక జరుగుతుంది. ప్రియుని దంతక్షతాలను పెదవిపై కప్పుకొనడానికి ఆ కస్తూరి కప్పినదట. ఎర్రని మృదువైన పెదవికి అక్కడక్కడ అంటిన కస్తూరి తాటాకు మీద మషీపకంతో లేఖలు రాసినట్లు ఆ భామ విభునికి రాసిన ప్రేమలేఖకట. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ పదంలోని భావసౌందర్యానికి ముగ్దుడుకాని, సాహిత్యరసికడు ఉండడు అనటంలో అతిశయోక్తికాదు.

క్షత్రయ్య కంచికి వెళ్ళినప్పుడు వరదరాజస్వామికి జరిగే పూజలలో ఎక్కువ సమయం గడిపేవాడు. ఆ ఆలయంలో ఒక మారుమూల కూర్చుని ధ్యానంలో నిమగ్నుడైయుండగా అది గమనించని అర్చకులు పూజానంతరం ఆలయ ద్వారాలు మూసివేశారు. తెల్లవారుజామున నిశ్శబ్దానికి భంగం కలిగిస్తూ మ్రోగిన అందెల సవ్వడికి క్షేత్రయ్య కళ్ళుతెరచి చూడగా గర్భగుడి తలుపులు తెరచుకొని పేరిందేవి అమ్మవారు స్వామివారి శయన మందిరం విడిచి వెలుతుండగా క్షేత్రయ్య అమ్మవారి దర్శనానికి సాష్టాంగ దండ ప్రమాణం చేశాడు. ఆ సన్నివేశానికి అక్షరర

ాపం కలిగిస్తూ వెలువడిన క్షేత్రయ్య ఈ పదంలో స్వామివారి సన్నిధి నుండి అమ్మవారి గుడివరకు నలిగి జారిపడిన గొజ్జంగి విరులను చూసి క్షేత్రయ్య పాడిన పాట...పల్లవి: మగువ తనకేళికా మందిరము వెడలెన్

చరణం: విడజారుగొజ్జంగి - విరిదండ జడతోను

కడుచిక్కువడి పెనగు - కంఠసరములతోను

నిడుద కన్నుల తేరు - నిదురమబ్బులతోను

తొడరి పదయుగముననను - తడబడెడు నడలతోను

సొగసి సొగయని వలపుసొలపు జూపులతోను

వగవగల ఘనసార - వాసనలతోను

జిగిమించు కెమ్మోవి - చిగురు కెంపులతోను

సగము కుచముల విదియు చందురులతోను

తరితీపు సేయు సమసురత బడలికతోను

జరుత పాడవ చెరగు జార్పైట తోను

ఇరుగడలకైదండలిచ్చు తరుణులతోను

పరమాత్మ మువ్వగోపాల తెలవారె ననుచు

ఇలా అన్నమయ్య - క్షేత్రయ్య శృంగార పదాలను పరిశీలించవచ్చు.

## 3. అన్నమయ్య - క్షేత్రయ్య పదకవిత్వంలో సంగీత విశేషాలు

అన్నమయ్య - క్షేత్రయ్య పదాలను సంగీత, సాహిత్యాల దృష్టితో పరిశీలిస్తే అన్నమయ్య సంకీర్తనలలో సంగీతం కంటే సాహిత్యం పాలు ప్రముఖంగా ఉన్నట్లు కనిపిస్తుంది. అదే క్షేత్రయ్య పదాలను గమనిస్తే సంగీత సాహిత్యాలకు సమప్రాధాన్యం ఇస్తూనే వాటికి అభినయాన్ని జోడించి రంజింపజేస్తాడు. అన్నమయ్య తెలుగుదనానికి ఇంకా ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి చెందినవాడు కావడంచేత రాయలసీమ మాండలికంలో చేసిన పద ప్రయోగాలు కనిపిస్తాయి. క్షేత్రయ్య కోస్తా ప్రాంతానికి చెందినవాడు కావడం చేత తెలుగుధనం మరింత ఉట్టిపడ ుతుంది. అన్నమయ్య పాటల్లో 'దేశిసూళాది' అనే రాగతాళమాలికొటి విలక్షణంగా కనిపిస్తుంది. అన్నమయ్య సంకీర్తనలలో భక్తికి అగ్రస్థానమిస్తే, క్షేత్రయ్య పదాలలో మధురభక్తికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తుంది. ఎందుకంటే క్షేత్రయ్య ఇలాంటి మధురభక్తి ప్రభలంగావున్న 17వ శతాబ్దంలో జీవించాడు. అయితే క్షేత్రయ్య తన పదాలలోకి తెలుగునుడికారాన్ని భావవ్యక్తీకరణలోని సంఘటనలను ఏరుకోవడంలో క్షేత్రయ్య అన్నమయ్య చూపిన మార్గంలో పయనించినట్లు స్పష్టంగా తెలుస్తుంది. అన్నమయ్య తన సంకీర్తనలలో 95 రాగాలను ప్రయోగించినట్లు తెలుస్తుంది. వీటిలో ఎక్కువగా కాంభోజి, దేవశాలం, నాదరామక్రియ, ముఖారి, లలిత, శంకరాభరణం, శ్రీరాగం, సాలంగనాట మొదలగునవి.

క్షేత్రయ్య నివాసస్థలమైన మువ్వగ్రామానికి సమీపంలో వున్న కూచిపుడి, శ్రీకాకుళం ప్రవ ఝఖ విద్యాలయాలు విద్యలకు, కళలకు నిలయమై ఎందరో ఆయా రంగాలలో తీర్చిదిద్దారు. ఆ ప్రదేశంలో ఉన్న క్షేత్రయ్యకు సంస్కృతాంధ్ర సాహిత్యంలోను సంగీత నృత్యాలలో మంచి ( పావీణ్యాన్ని సంపాదించాడు. మువ్వగోపాలునిపై క్షేత్రయ్య రాసిన పదాలలో 40 రాగాలున్నాయి. అవి ఎదుకులకాంభోజి, కాంభోజి, బిళమరి, అరాన, కాఫి, కళ్యాణి, సారంగి మొదలగు రాగాలు కలవు. అంతేగాక ఈ రాగాలలో త్రిపుట, ఆది, జంపే, ఆట మొదలగు తాళాలలో ఉంటాయి. కనుకనే క్షేత్రయ్య పదాలు రాగతాళప్రయోగ వైవిధ్యాలతో అలరారుతుఅన్నయి.

## 4. అన్నమయ్య - క్షేత్రయ్య దర్శించిన దేవతామూర్తులు

అన్నమయ్య - క్షేత్రయ్య ఇరువురు తమ ఇష్టదైవాలపట్ల ప్రగాఢవిశ్వాసం కలిగినవారు. ఏ దేవతామూర్తులను దర్శించినా వారిలో వీరికి తమ ఇష్ట దైవాలు కన్పించడం విశేషం. అన్నమయ్య నారసింహుని, శ్రీకృష్ణుని, విఠలుని, చెన్నకేశవుని, ఇలా ఎందరి దేవతలను దర్శించినా ఆ దేవతలను తన ఇష్టదైవమైన వేంకటేశ్వరునితో ముడిపెట్టి సంకీర్తనలు రాయడమే జీవిత లక్ష్యంగా కనిపిస్తుంది. ఇలా అన్నమయ్య ఆంధ్రదేశంలోని వైష్ణవ క్షేత్రాలను దర్శించి దివ్యతిరుపతుల సంఖ్య పెంచాడు.

క్షేత్రయ్య తన ఇష్టదైవమైన మువ్వగోపాలునిపై అపారమైన భక్తి విశ్వాసాలతో కూడిన పదాలు రాస్తూ ఆంధ్ర ప్రాంతాలలోనే గాక తమిళ, కన్నడ ప్రాంతాలలో ఉదా॥ కంచి, శ్రీరంగం, మధుర, తిరువళ్ళూరు మొదలైనవి కలిపి దాదాపు 18 క్షేత్రాలు దర్శించి ఆ దేవతా మూర్తులన ు మువ్వగోపాలునిగా భావించి అనేక పదాలు రాసి ఆ దేవతా మూర్తులకు అభేదాన్ని ప్రకటించి మువ్వగోపాల పదంతో పదరచనలు చేసాడు.

## 5. అన్నమయ్య - క్షేత్రయ్యల రాజాశ్రయాలు

ఈ పదకర్తల కీర్తి విశ్వవ్యాప్తమయిన తర్వాత వారికి రాజాశ్రయాలలో స్థానాలు సత్కారాలకు, సన్మానాలకు ఎన్నో ఆహ్వానాలు వచ్చాయి. అన్నమయ్య రాజాశ్రయాలను వారి సన్మానసత్కారాలపట్ల ఆసక్తి లేదు. అయినా బాలసఖుడైన సాల్వ నరసింగరాయలు అన్నమయ్య సంకీర్తనా గానానికి ముగ్ధుడై ఆస్థానానికి ఆహ్వానించాడు. తమ ఆశీర్వాద బలంతో సామ్రాజ్యం క్షేవ ుంగా వుంటుందని కోరడంతో అతని ఆస్థానానికి వెళతాడు. రాజు కోరికపై అన్నమయ్య తన ఇష్టదైవాన్ని తలచుకొని 'ఏమొకోచిగురుటదరమున' అనే కీర్తన పాడగా తన్మ యత్వాన్ని పొందిన రాజు తన మీద ఒక పదాన్ని వినిపించమని కోరాడు. హరిని కీర్తించిన నోట నరుని కీర్తించనని అన్నమయ్య నిరాకరించినందుకు కోపించి చెరసాలలో సంకెళ్ళలల్లో ఉంచాడట. ఆ శ్రీహరిని కీర్తించగా సంకెళ్ళు తొలగిపోయి విముక్తుడయ్యాడట. ఇలా రాజాశ్రయాలపట్ల, సత్కారాలు, సన్మానాలపట్ల అన్నమయ్య విముఖత ప్రకటించినట్లు తెలుస్తుంది.

క్షత్రయ్య మధురనేలిన తిరుమలనాయకున్ని గోల్కొండ నవాబు అబ్దుల్ కుతుబ్షాను, తంజావూరు రఘునాథ నాయకున్ని మొదలైన ప్రముఖులను దర్శించి వారిపై అనేక పదాలు చెప్పినట్లుగాను అదే విధంగా ఎందరో ప్రభువుల చేత సన్మానాలు పొందినట్లు తెలుస్తుంది.

ముగింపుఇలా అన్నమయ్య సంకీర్తనలు వైష్ణవసంప్రదాయ వ్యాప్తికి దోహదం కలిగించాయి. తన ఇష్టదైవంపై 32వేల సంకీర్తనలు రాసినట్లుగా తెలుస్తున్నా ప్రస్తుతం 12 వేలు సంకీర్తనలు మాత్రమే లభిస్తున్నాయి. ఈ సంకీర్తనల్లోని పాటలు, పదాలు, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం, భావలాలిత్యం పెనవేసుకున్నాయని చెప్పవచ్చు. అంతేకాక ఇవి తెలుగు సంస్కృతిలో భాగాలైనాయి. అలివేలుమంగ శ్రీనివాసులకు తన జీవితాన్ని అంకితం చేసిన పరమ భక్తుడు అన్నమయ్య. సరళమైన మాటలతో ఆధ్యాత్మిక సత్యాలను వేంకటపతి తత్త్వాన్ని జీవాత్మ పరమాత్మ తాదాత్మ్యాన్ని లోకనీతిని, ధర్మాన్ని విష్ణుతత్త్వంలో కీర్తించి త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనాచార్యులకు అన్నమయ్య మార్గదర్శకుడిగా నిలిచాడు.

క్షత్రయ్య పదానికి మూలం అన్నమయ్య పదమే. అన్నమయ్య పదంలోని తేటతెనుగుదనాన్ని క్షేత్రయ్య అలవరచుకుని భక్తి పూరితాలైన శృంగార పదాలకు శ్రీకారం చుట్టాడు. క్షేత్రయ్య పదం 'దృశ్య శ్రవణ సమసంబంధి కళాహృదయ చైతన్యగ్రంథి' అనే నానుడి ప్రచారంలో వుంది. ఇటువంటి పదాలు 4500 వరకు రచించి పాడాడని తెలుస్తున్నా నేడు లభిస్తున్నవి 330 మాత్రమే. ఎందరో రాజులను రాజాస్థానాలను దర్శించడంతో మువ్వగోపాలుని పదాలకు ఎనలేని ప్రచారం ఏర్పడింది. ప్రజలు చెవులారా విన్నారు, కన్నులారా దర్శించారు. కనుకనే ఆ పదకవితలో నేటికీ సంప్రదాయ నృత్యరీతులకు వెన్నెముకగా నిలిచాయి. క్షేత్రయ్య పదాలలో లలితమైన తెలుగు దనంతో పాటు చక్కని అలంకారాలు మరియు జాతీయాలు ఎక్కువగా కనిపిస్తాయి. ఇలా సంగీత సాహిత్యాభినయాలకు సమప్రాధాన్యతను ఇచ్చిన పదకర్తగా క్షేత్రయ్య కీర్తించబడ్డారు.

అన్నమయ్య తన అవసాన దశలో తన ఇష్టదైవమైన వేంకటేశ్వరునిలో ఐక్యంకాగ, క్షేత్రయ ్య తాను ఈ లోకంలోకి వచ్చిన కర్తవ్యం పూర్తయ్యిందని గుర్తించి తన ఇష్టదైవమైన మువ్వగోపాలునిలో ఐక్యం చెందారు. ఇలా తెలుగు సాహిత్యానికి, సంగీతానికి సంస్కృతికి విశేషకృషి చేసిన ఈ పదకర్తలిరువురు చిరస్మరణీయులు.

## ఆధారగ్రంథాలు

[1] అన్నమయ్య సంకీర్తన సంపుటాలు - తి.తి.దే.
[2] ఆంధ్రవాగ్గేయకార చరిత్రము - రజనీకాంతరావు. బి
[3] క్షత్రయ్య పదములు - అప్పారావు విస్సా
[4] పదసాహిత్య పరిమళం - గంగప్ప. ఎస్
[5] క్షేత్రయ్య - ప్రమీళాదేవి మంగళగిరి
[6] అన్నమయ్య సంకీర్తన సౌరభం - డా. ఎస్. గంగప్ప
[7] తిరుమల - డా. విస్తాలి శంకరరావు
[8] శ్రీ తాళ్ళపాక సాహిత్యానుశీలనం - డా. కె.మధురజ్యోతి



పి. కాళియప్ప, పరిశోధక విద్యార్థి, మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై. ఎం.ఏ., ఎం.ఫిల్. పట్టాను మద్రాసు విశ్వవిద్యాలయం నుండి స్వీకరించబడినది. ఇప్పటి వరకు 5 జాతీయ/ అంతర్జాతీయ పరిశోధక వ్యాసాలు ప్రచురించడమైనది. మద్రాసు విశ్వవిద్యాలయంలో జరిగిన జాతీయ సదస్సులో సంయుక్త కార్యదర్శిగా అనుభవం
.